క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల సర్దార్‌పటేల్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భిక్షపతి, ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా అనిల్, సంయుక్త కార్యదర్శిగా తిరుమలేష్, కోశాధికారిగా అనిల్, సంస్కృతిక కార్యదర్శిగా నవీన్‌కుమార్, ఉత్సవ కార్యదర్శిగా సురేందర్, క్రీడా కార్యదర్శిగా సత్యానారాయణ, కార్యనిర్వహణ కార్యదర్శిగా విజయ్‌కుమార్‌తో పాటు మహేష్, వీరేందర్ , సురేష్ , శ్రీకాంత్‌లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులుకు యూత్ సభ్యులు సన్మానం చేశారు.

నవయుగ యూత్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



అధ్యక్షుడు శ్రీధర్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ జిల్లెలగూడ నవయుగ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిద్దాల శ్రీధర్, సభ్యులుగా భాస్కర్‌రెడ్డి, జంగారెడ్డి, బాలప్ప, దామోదర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కాశీనాథ్‌రెడ్డి, శ్రీశైలం, సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జగదీష్, శ్రీకాంత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మహేష్, శ్రీనివాస్, వంశీధర్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కమిటీ మాజీ అధ్యక్షుడు కాణాలకేమాద్రి పాల్గొన్నారు.

సాంకేతిక సహాయకుడిగా రవికుమార్‌కు అవార్డు



మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న రవికుమార్

కందుకూరు: జిల్లాలో ఉత్తమ సాంకేతిక సహాయకుడిగా కందుకూరు మండల ఉపాధిహామీ పథకం టీఏ రవికుమార్ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి సబితారెడ్డి, కలెక్టర్ హరీష్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నాడు. అవార్డుతో తనపై బాధ్యత మరింత పెరిగిందని రవికుమార్ ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశాడు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



పుస్తకాలు అందజేస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: బంటి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తనయుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సీఐ రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ భరత్‌కుమార్, వైస్ చైర్మన్ యాదగిరి, శివసాయి, మహేశ్‌లు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: లక్ష్య సాధన కోసం విద్యార్థులు విద్యాభ్యాసం చేయాలని నిర్మాణ్ ఫౌండేషన్ చైర్మన్ ఏలె వెంకట్ నారాయణ అన్నారు. చుక్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 250 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. సర్పంచ్ కిష్టమ్మ, హైమావతి, ఉప సర్పంచ్ శ్రీనివాసురెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల పాత్ర ఎనలేనిది

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్: తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎనలేనిదని, ప్రతి ఒక్కరూ వారిని ప్రోత్సహించాలని, జెడ్పీటీసీ, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోలాట కళాకారులకు ప్రోత్సాహకంగా రూ.30 వేలు, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 30 చీరలు పంపిణీ చేశారు. సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పర మేశ్, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, సర్పంచ్‌లు నాగమణి, హంశమోత్యానాయక్ పాల్గొన్నారు.

యూత్ అధ్యక్షుడిగా రవీందర్

కడ్తాల్: కర్కల్‌పహాడ్ గ్రామ అంబేడ్కర్ యూత్ అధ్యక్షుడిగా దుంపల రవీందర్‌ను ఎన్నుకున్నారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం సభ్యులు రవీందర్‌ను ఘనంగా సన్మానించారు. రాబర్ట్ క్లైవ్, రాజు, జహంగీర్, సురేందర్, మధు, రాజు, మహేశ్‌బాబు, వీరేశ్ పాల్గొన్నారు.

ఊరూరా మువ్వన్నెల రెపరెపలు



మహేశ్వరం: కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జెండా వందనం చేస్తున్న మేయర్ పారిజాత

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మహేశ్వరం నియోజకవర్గంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. –సాక్షి, నెట్ వర్క్



మీర్‌పేట: జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి



కందుకూరు: రెవెన్యూ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, తదితరులు



మహేశ్వరం: భారతమాత వేషధారణలో చిన్నారులు



జాతీయ జెండాతో చిన్నారులు



పహాడీషరీఫ్: 100 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ



తుక్కుగూడ: జెండా ఎగురవేస్తున్న మాజీ ఎంపీ దేవేందర్‌గౌడ్, కుటుంబ సభ్యులు



కందుకూరు: జెండా ఆవిష్కరించిన పీఏసీఎస్ చైర్మన్, జెడ్పీటీసీ తదితరులు



మహేశ్వరం: జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఎంపీపీ రఘుమారెడ్డి



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి



పహాడీషరీఫ్: జెండావిష్కరణలో కో-ఆప్షన్ మెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డి



మీర్‌పేట: జెండా ఆవిష్కరణలో మేయర్ దుర్గ తదితరులు



మహేశ్వరం: సహకార సంఘం కార్యాలయంలో..



హుడాకాంప్లెక్స్: డాక్టర్స్‌కాలనీ స్వాతంత్ర్య వేడుకలో కాలనీవాసులు

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మీర్‌పేట: శివసాయినగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని లెనిన్‌నగర్ సబ్‌స్టేషన్ ఏఈ నాగిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఆర్ కాలనీ, లక్ష్మీదుర్గహిల్స్, సీతా మెడోస్, రాఘవేంద్రకాలనీ, శివసాయినగర్, సుమ ప్యారడైజ్, రోమా ఫేజ్–2,3,4, వెంకటేశ్వరకాలనీ, టెలిఫోన్ ఎక్సేంజ్, రోమా ఎన్క్లేవ్–1, ఎంఆర్ఆర్ కాలనీ, ఆంజనేయ టవర్స్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

సరూర్‌నగర్ డివిజన్‌లో..

హుడాకాంప్లెక్స్: చెట్లకొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సౌత్‌ఎండ్‌పార్కు, గొర్రెల్లి, బ్యాంక్ కాలనీ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, 11కేవీ సాయికాలనీ, ఆలిండియా రేడియో ఫీడర్ల పరిధిలోని ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు, తట్టిఅన్నారం ఫీడర్ పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



నియామక పత్రం అందజేస్తున్న కృష్ణ మాదిగ

ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ కృష్ణమాదిగ

కడ్తాల్: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ పోతుగంటి కృష్ణ మాదిగ అన్నారు. ఈ నెల 28న కల్వకుర్తిలో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం చరికొండ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అరవింద్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా నాగిళ్లయాదగిరి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ మాదిగ, ప్రచార కార్యదర్శిగా మహేశ్, రాజు, కార్యదర్శిగా నవీన్, సహాయ కార్యదర్శులుగా శివానంద్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేశ్‌మాదిగ, కొండల్‌మాదిగ, మహేశ్, ఈర్లపల్లి మహేశ్, శ్రీరాములు పాల్గొన్నారు.

ఉనికి కోసం రాజకీయాలు

జెడ్పీటీసీ అనురాధ

ఆమనగల్లు: విపక్షాలు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయాయని, ఉనికి కోసం రాజకీయాలు సాగిస్తున్నాయని జిల్లా పరిషత్ సాంఘీక సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్, జెడ్పీటీసీ అనురాధ అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఆనంద్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆమె మాట్లాడుతూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ భారీ మెజార్టీతో గెలుస్తుందన్నారు. మూడో సారి సీఎం కేసీఆర్ అధికారం చేపట్టడంఖాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాధమ్మ, వెంకటయ్య, రామాకృష్ణ, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు, తండాల అభివృద్ధే లక్ష్యం

ఎంపీపీ కమ్లీమోత్యానాయక్

కడ్తాల్: గ్రామాలు, తండాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అన్నారు. మంగళవారం గోవిందాయిపల్లి తండాలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎంపీపీ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలు, తండాల సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామునాయక్, ఉప సర్పంచ్ శిరీష, మాన్యానాయక్, చత్రునాయక్, సంతోష్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే మంచిరెడ్డి

తుర్కయంజాల్: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్‌కు చెందిన సుమారు 150 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, బొక్క గౌతమ్ రెడ్డి, బొక్కగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఆమనగల్లు: మాడ్గుల మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మస్న అశోక్, ప్రధాన కార్యదర్శిగా కుకుడాల పెద్ద రాములు, ఉపాధ్యక్షుడిగా పాలాది సైదులు, కోశాధికారిగా ఏశాల శివ, కార్యదర్శులుగా మస్న కృష్ణయ్య, గోశిక రాజు, కార్యవర్గ సభ్యులుగా మస్న ప్రవీణ్, పెండం రాజు, అవ్వారి రాములు, సారంగి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడిగా మస్న వినోద్, గౌరవ సలహాదారులుగా గంజి రమేష్, ఏశాల వెంకటేశ్వర్లు, గుర్రం సంతోష్‌బాబు ఎన్నికైయ్యారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం



విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ చంద్రయ్యగౌడ్



ప్రొజెక్టర్, డిజిటల్ బోర్డులను అందజేసి ప్రారంభిస్తున్న సర్పంచ్

మహేశ్వరం: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని మాణిక్యమ్మగూడ గ్రామ సర్పంచ్ మాసారం చంద్రయ్య గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మాణిక్యమ్మగూడ పాఠశాలలో చదువుకుంటున్న 30 మంది పేద విద్యార్థులకు ఒక్కోక్కరికి రూ.10 వేల చొప్పున రూ. 3 లక్షల ఆర్థిక సహాయం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే చదువుకుంటారని వారి సంక్షేమానికి తనవంతుగా సహకారం అందించి విద్యాభివృద్ధికి పని చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకే రూ. 10వేల ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. అంతకు ముందు ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్ పాఠశాల వలే డిజిటల్ తరగతుల నిర్వహణ కోసం రూ.70 వేల సొంత నిధులు వెచ్చించి ప్రొజెక్టర్‌తో పాటు డిజిటల్ బోర్డులను అందజేశారు. సాంకేతిక విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు తిరుపతిరెడ్డి, మల్లేష్, భూపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శైలేందర్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ రాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు విస్తృతం చేస్తాం

క్లబ్ అధ్యక్షుడు వెంకటేశర్లుగౌడ్

ఆమనగల్లు: లయన్స్‌క్లబ్ సేవలను మరింతగా విస్తృతం చేస్తామని అధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ పేర్కొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. మంగళవారం క్లబ్ ఆధ్వర్యంలో మూడు సిమెంట్ చైర్లు, మైక్ సెట్‌ను ప్రభుత్వాసుపత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, రమేష్, వెంకట్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రికి బెంచీలు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు